సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 1 | జూన్ | 2024 | పేజీలు : 8



## గ్రూప్ వన్ అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టిక్కెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలి

10 తర్వాత అభ్యర్థులకు నో ఎంట్రీ

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



7 లో



# ఫలితాలపై ఉత్కంఠ

కౌంటింగ్‌కు కౌంట్ డౌన్

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

సెగ్మెంట్లు, బూత్‌ల వారీగా వచ్చే ఓట్ల విషయమై అభ్యర్థుల లెక్కలు

ఎగ్జిట్ పోల్స్‌పై ఆసక్తి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 31, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల సమరంలో చివరి ఘట్టం అవిష్కృతం కానుంది. ఉత్కంఠగా ఎదురు చూస్తున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఇంకా మూడు రోజుల్లో ఎంపిగా ఎవరు విజయం సాధించనున్నారో తేలనుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు, శ్రేణులతో పాటు ఆసక్తి కలిగిన వివిధ వర్గాల వారంతా పోలింగ్ పూర్తయిన నాటి నుండి రోజుల వారీగా లెక్క పెట్టుకుంటూ వస్తున్నారు. పోలింగ్‌పూర్తయ్యాక వారం రోజుల పాటు కూడికలు, తీసి వేతలతో సెగ్మంట్లు, బూత్‌ల వారీగా లెక్కగట్టుకుంటూ గడిపిన ప్రధాన పార్టీల మిగతా 2లో..

---

జూన్ 6 నుండి 19 వరకు 2లో..

## సహకార ఎన్నికలు

## శివమెత్తిన సూరీడు!

మండలంలో 43.6 డిగ్రీల

ఉష్ణోగ్రత నమోదు

వేసవి ప్రారంభం నుంచి ఇదే అధికం

2 లో






2 లో

## అన్నదాతకు నాసిరకం ఉచ్చు

గ్రామాల్లో విత్తనాల దందా ఏటా మోసపోతున్న వైనం

అప్రమత్తం చేయడంలో యంత్రాంగం నిర్లక్ష్యం

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్

సిపి అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ ప్రావీణ్య



2 లో



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్

### సిపి అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ టౌన్ , మే 31, మేజర్ న్యూస్: నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యలు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి ప్రావిణ్య పోలీస్ కమిషనర్ ఝా తో కలిసి జిల్లాలోని విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు రాబోయే వానాకాలం సీజన్ కు సంబంధించి రైతాంగానికి నాణ్యతతో కూడిన విత్తనాలు అమ్మాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాల బారిన పడకుండా డీలర్లు సహకరించాలన్నారు. అమ్మకాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని ,ఎంఆర్పి రేటు కంటే ఎక్కువ అమ్మకూడదని తెలిపారు. లేబుల్ లేకుండా అమ్మ కూడదని సూచించారు. అనుమతి లేని విత్తనాలు మార్కెట్ లోనికి రాకుండా నివారించేందుకు వ్యవసాయ, పోలీస్, రెవిన్యూ శాఖ అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ డీలర్లు అందరూ వ్యవసాయ, పోలీస్ శాఖలకు సహకరించాలని, రైతులకు మేలు చేయాలన్నారు. ముఖ్యంగా చట్టం గురించి అందరూ తెలుసుకోవాలని తెలిపారు. విత్తనాలు అక్రమంగా నిల్వ చేసిన, రవాణా చేసిన, లూజుగా అమ్మిన జరిమానా తో పాటు శిక్షకు కూడా గురికావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి లు అబ్దుల్ బారి, రవీందర్, ఏసీపీ లు తిరుపతి, కిరణ్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్, ఏ డి ఏ సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా విత్తన డీలర్ల అసోసియేషన్ నేతలు, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివమెత్తిన సూరీడు!

వెంకటాపురం నూగూరు మే 31 మేజర్ న్యూస్ సూర్య: భానుడు ఉగ్రరూపం దాల్చాడు. ఈ వేసవిలోనే అత్యధికంగా శుక్రవారం మండలంలో 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ ప్రారంభం నుంచి 35 డిగ్రీలకు తగ్గకుండా ఉండగా– గత రెండు, మూడు రోజులుగా మరింత పెరిగింది. దీంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో.. వెంకటాపురం మండలం తో పాటు గ్రామాలల్లోనూ రోడ్లపై జన సంచారం తగ్గింది. ప్రజలు ఇళ్లకే పరిమితమవడంతో ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరిగి.. విద్యుత్తు వాడకం రెట్టింపు అయింది. రాత్రి పది గంటలు దాటినా.. వేడిగాలుల తీవ్రత, ఉక్కపోత తగ్గడం లేదు. మండలాల్లో వేడిగాలుల ప్రభావం అధికంగా ఉంది

### నివారణ మార్గాలు

వడదెబ్బకు గురైన వ్యక్తిని శీతల ప్రాంతానికి చేర్చడంతో పాటు చల్లటి నీటిలో ముంచి తడివస్త్రంతో శరీరాన్ని తుడవాలి. శరీర ఉష్ణోగ్రత 101 ఫారన్హీట్ కంటే తక్కువకు వచ్చే వరకు తుడుస్తూనే ఉండాలి. చల్లగాలి తగిలేలా చూడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్లలో ఏదోఒక దాన్ని తాగించాలి. ఆపై స్థానిక వైద్యుల సలహాలు తీసుకోవాలి.

### పిల్లలు, వృద్ధులపై ప్రభావం

వాతావరణ మార్పులు, ఎండల ప్రభావంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని చిన్నపిల్లల ఆసుపత్రులు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. వేడిగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో పిల్లలు, వృద్ధుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తదితరాలు ఎక్కువగా తీసుకోవాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని చెబుతున్నారు. ఎండ తీవ్రత అధికమైతే.. వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని.. శరీర ఉష్ణోగ్రత 105.1ఎఫ్ కంటే ఎక్కువగా ఉంటే నీరసిస్తారని, చెమట అధికంగా పట్టి శరీరంలోని లవణాలు, నీటి శా తగ్గిపోతుందని హెచ్చరిస్తున్నారు. చర్మం పొడిబారడం,మూత్రం గాఢ పసుపు రంగులో వచ్చి. మంటగా వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే పెద్దలైనా, వృద్ధులైనా సొమ్మసిల్లి పడిపోతారని స్పష్టం చేస్తున్నారు.

# ఫలితాలపై ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి..

అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు మళ్లీ ఇప్పుడు ఆదే పనిలో పడ్డారు. అయితే దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు నేటితో ముగియనుండగా ఎగ్జిట్ పోల్స్ వెలువడను న్నాయి. దీంతో ఎగ్జిట్ పోల్స్ ఏ పార్టీ వైపు, ఏఅభ్యర్థి గెలుస్తాడని ప్రకటించనుండడంతో అభ్యర్థులతో పాటు, ఓటర్లు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. అయితే జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టేందుకు అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. వరంగల్ లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ఏనుమాముల మార్కెట్లో నిర్వహిస్తుండగా మహబూ బాబాద్ లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్లో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బంది కి మొదటి విడత శిక్షణ పూర్తి చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా సీసీ కెమెరాలు అమర్చారు. మూడెంచల భద్రతను భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసిన తరువాత అభ్యర్థులు బూత్ల వారీగా లెక్కలు చూసుకున్న ప్రధాన పార్టీల అభ్యర్థులం దరూ గెలుపు ధీమాతో ఉన్నారు. మార్చి 2 3న ప్రారంభమైన ఎన్నిక ప్రక్రియ తెలంగాణ లో మే 13న పోలింగ్ ముగిసింది. నేడు పోలింగ్ ముగిసిన తరువాత ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. అభ్యర్థుల విజయం , పార్టీల గెలుపుపై పలు సర్వేలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే పోలింగ్ ముగిసిన తరువాత వివిధ సంస్థలు వెలువరించే ఎగ్జిట్ పోల్స్ పై అందరూ అసక్తి కనబరుస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో సైలెంట్ ఓటింగ్ బిజేపి జరిగినట్లు ప్రచారం జరుగుతుండటంతో పాటు తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు ఏ పార్టీ గెలుచుకోబోతుంది, కేంద్రంలో మరోసారి బిజేపి ప్రభుత్వమే వస్తుందా ప్రచారం చేసినట్లుగా 400 సీట్లు వస్తాయా లేవా ఎగ్జిట్ పోల్స్ లో ఏ పార్టీ వైపు మొగ్గు చూపారో పార్టీ నేతలు, ప్రజలు ఉత్కంఠ తో ఎదురు చూస్తున్నారు.

## నేటితో ముగియనున్న

## డిగ్రీ అడ్మిషన్ల మొదటి విడత ప్రక్రియ



పరకాల, మే 31, మేజర్ న్యూస్ : డిగ్రి మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందడానికి గడువు జూన్ 1 చివరి తేది అని వెబ్ ఆప్షన్ ఇ వ్వడానికి జూన్ 2 చివరి తేది అని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ తెలిపారు. మొదటి సంవత్స రములో చేరేందుకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ , వెబ్ ఆప్షన్ అన్ లైన్ చేసుకునే క్రమములో ఏమైన సందేహాలు ఉంటే హెల్ప్లైన్ సెంటర్లో సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో బిఎ(హెచ్ ఈసి, కంప్యూటర్ అప్లికేషన్), బికాం కంప్యూటర్ అప్లికే షన్, బిఎ స్సి డైరీ సైన్స్, బిజెడ్సి , ఎంపిసి , ఎంపిసిఎస్ కోర్సు లలో సీట్లు ఉన్నాయని తెలిపారు. పరకాల పరిసర ప్రాం త విద్యార్థులు పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల లోనే అడ్మిషన్ పొందాలని అన్నారు. హెల్ప్లైన్ సెంటర్ విద్యార్థులకు అందుబాటులోఉందని ఏమైన సందేహాలు ఉన్న 9963929565 నెంబర్ కి ఫోన్ చేసి సేవలు పొందాలని ప్రిన్సిపాల్ బి. సంతోష్ కుమార్ తెలిపారు.

# అన్నదాతకు నాసిరకం ఉచ్చు

### గ్రామాల్లో విత్తనాల దందా ఏటా మోసపోతున్న వైనం

### అప్రమత్తం చేయడంలో యంత్రాంగం నిర్లక్ష్యం

వెంకటాపురం నూగూరు మే 31 మేజర్ న్యూస్ సూర్య: అన్నదాతలు ఖరీఫ్ సాగులో నిమగ్నమయ్యారు. విత్తనాలు, ఎరువులను కొనుగోళ్లు చేస్తున్నారు. ఈక్రమంలో కొందరు అక్రమార్కులు రైతులకు నాసిరకం విత్తనాలు అంటగడుతున్నారు. అప్పుగా ఇస్తున్న సాకుతో నాణ్యత లేని, గతేడాది మిగిలిపోయిన వాటిని విక్రయిస్తూ మోసానికి పాల్పడుతున్నారు. జిల్లాలో కొందరు సిండికేట్గా ఏర్పడ్డారు. గ్రామాల్లో రైతులను నమ్మించి వారి ద్వారా ప్రచారం చేయిస్తున్నారు. తక్కువ ధరకే మేలైన పత్తి విత్తనాలు మిరప విత్తనాలు విక్రయిస్తామని చెబుతున్నారు. ప్రముఖ కంపెనీల పేరిట నకిలీ ప్యాకింగ్ తో పత్తి విత్తనాలు మిరప విత్తనాలు అమ్ముతున్నారు. మండలంలో పరిధిలో నకిలీ బ్రాండ్లు సృష్టించి మిరప విత్తనాలను అంటగడుతున్నారు. కర్ణాటక నుంచి విడిగా విత్తనాలు తీసుకొచ్చి స్థానికంగా ప్యాకింగ్ చేస్తున్నారు. ఏదో ఒక కంపెనీ పేరు కవర్లపై ముద్రించి మోసం చేస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేకపోయినా ఉన్నట్లు నమ్మిస్తున్నారు. ధరలు తగ్గించి అమ్ముతుండటంతో రైతులు వాటివైపు మొగ్గుచూపి నష్టాల పాలవుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది.

### కఠిన చర్యలు ఏవీ?

నాసిరకం విత్తనాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు రూపొందించాయి. పత్తి మిరప విత్తనాలకు జెనెటిక్ ఇంజినీరింగ్ అప్రూవల్ కమిటీ అనుమతి ఉండాలనే నిబంధన విధించారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తారు. విత్తనాలను పరీక్షల కోసం ల్యాబ్కు పంపితే ఐదారు నెలలకు గాని నివేదిక రావడం లేదు. అప్పటివరకు వారిపై ఛార్జిషీటు తయారు చేయడం లేదు. దీనికితోడు రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. రైతులు అంటున్నారు.

# జూన్ 6 నుండి 19 వరకు సహకార ఎన్నికలు

మహబూబాబాద్ ప్రతినిధి,మే31,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఉత్తర్వులు మేరకు జూన్ 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. మిగిలిన సహకార సంఘాలకు విడతల వారీగా ఎన్నికలు జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం ఏదైనా సహకార సంఘం యొక్క కమిటీ పదవీ కాలం ముగుయుటకు 60 రోజులు ముందు సదరు సహకార సంఘ ఎన్నికల ప్రపోజల్స్ పంపవలసియున్నది. పదవి కాలం ముగుస్తున్న సహకార సంఘాలు ప్రపోజల్స్ జిల్లా సహకార అధికారి మహబూబాద్ కు కానీ లేదా సంబంధిత ఫంక్షనల్ రిజిస్ట్రార్ కు కానీ సమర్పించవలసిందిగా ఆయన కోరడం జరిగిందన్నారు.

### ప్రస్తుతం ఎన్నికలు జరుగు

### సహకార సంఘాల వివరాలు:

6వతేదీన డిఎఫ్ సిఎస్ లిమిటెడ్ మహబూబాబాద్,10వతేదీన ఎఫ్ సి ఎస్ లిమిటెడ్ ఎడ్జెర్ల,టి ఎఫ్ సి ఎస్ లిమిటెడ్ గోపాలపురం,డిఎఫ్ సి ఎస్ మడగుడ,11వతేది న ఎఫ్ సిఎస్ లిమిటెడ్ అమ్మ పాలెం,డిఎఫ్ సి ఎస్ తాటివారి వెంపల్లి,ఎఫ్ డబ్ల్యూసిఎస్ లిమిటెడ్ కేసముద్రం, టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ గూడూరు, టీఎఫ్ సీఎస్ దుబ్బగూడెం,టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ బావురుగొండ, టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ మాచేర్ల, టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ కొమట్ల గూడెం,14 వతేదీన టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ అయోధ్య పురం,టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ కంబాలపల్లి,టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ మర్రి గూడెం,టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ సీతానాగరం,టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ పొట్యానాయక్ తండా,16 వతేదీన ఎఫ్ఎం సిఎస్ లిమిటెడ్ మహబూబాబాద్,17 వ తేదీన టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ చిన్న ఎల్లాపూర్,18 వతేదీన టీఎఫ్ సీఎస్ లిమిటెడ్ బ్రాహ్మణపల్లి 19వ తేదీన మర్రిమిట్ట సహకార సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

## నేడు శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో

# హనుమాన్ జన్మోత్సవం

### ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు

### మహిళా భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం

### ఆలయ చైర్మెన్ దేవునూరి రాధాకృష్ణ



గీసుగొండ మే31 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేవూనూరి రాధాకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా ఆలయంలో 21మంది మహిళా భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని, ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు,అర్చనలు, కీర్తనలు ఆలయ అర్చకులు శివపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతాయని, కాలనిలో హనుమాన్ స్వాములచే బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు.హనుమాన్ స్వాములు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జన్మోత్సవాన్ని విజయవంతం చేయాలని, స్వామివారి కృపకు పాత్రుల వ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్ రావు,సోమేశ్వర్, రవితేజ,హేమలత,ఇందిర,వినయ్ ప్రకాష్ మిశ్రా రాము, యాదగిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## నడి కూడ మండలంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనం...?

### ఒకవైపు ఉపాధి హామీ పనులు

### మరోవైపు జెసిబి ట్రాక్టర్లతో మట్టి తరలింపు

### ఉపాధి పనులకు భంగం కలిగిస్తున్న

### పట్టించుకోని పంచాయతీ అధికారులు

పరకాల రూరల్ మే 31 మేజర్ న్యూస్: నడి కూడ మండలంలోని 14 గ్రామాలలో జోరుగా ఒక వైపు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహిస్తూ ఉంటే మరోవైపు మట్టి దళారులు జెసిబి సహాయంతో ట్రాక్టర్ల సహాయంతో అక్రమ మట్టి తరలిస్తూ అధిక రేట్లకు విక్రయిస్తున్న ఇదేమిటి చెరువులో మట్టి అనుమతి లేకుండా తీయొద్దు చెరువులలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నామని అడ్డుకునే పంచాయితీ అధికారులే కరువయ్యారు. అక్రమార్కులు అక్రమ మట్టి దందా నిర్వహిస్తూ ఉంటే చెరువులన్నీ లోతుగా గుంతల మయం అవుతూ ఉంటే గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఎలా చేయాలి అని గ్రామ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ ఉపాధి హామీ కూలీలు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు చేసే చెరువులలో అక్రమ మట్టి తీయకుండా పంచాయతీ అధికారులు కట్టడి చేసి వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉపాధి హామీ పనులు కుంటూ పడి పోవడం ఖాయమని పలువురు ఉపాధి కూలీలు



వాపోతున్నారు. మండలంలోని 14 గ్రామాలలో జన సముద్రంల ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ఉంటే చెరువులలో పనిచేయడానికి స్థలం లేకుండా గుంతలమయం చేస్తున్న అక్రమ మట్టి దందా ప్రబుద్ధులపై చర్యలు చేపట్టాలని వారిపై భారీ జరిమానా విధించాలని అప్పుడే మట్టి దందాకు ముగింపు జరుగుతుందని పలువురు అన్నారు. నడికుడ మండలంలోని 14 గ్రామాలలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే దీనికి నిదర్శనం అని పలువురు వాపోతున్నారు. .







## మల్చింగ్ పేపర్‌తో కలుపు నివారణ

### రైతులు అధునాతన పద్ధతులు పాటించాలి

### ఎస్.వి.వి అగ్రి గ్రూప్ ఎండి కక్కెర్ల శ్రీనివాస్



గీసుగొండ మే31మేజర్ న్యూస్(సూర్య) : మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో ఎస్.వి.వి అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో కంపెనీ ఎండి,సొసైటీ మాజీ చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలుపు నివారణ పై రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు కలుపు నివారణ పెద్ద సమస్యగా ఏర్పడిందని,దానిని నివారించడానికి మల్చింగ్ పేపర్ అందుబాటులో ఉందని అన్నారు.కలుపు నివారణ కోసం ఇతర కెమికల్ రసాయనాలు వాడటంతో పంట దిగుబడి తక్కువ వస్తుందని తెలిపారు.విత్తనాలు నాటే ముందు మల్చింగ్ పేపర్ ను ఉపయోగిస్తే కలుపు నివారణ మొదటి దశ నుండే రాకుండా జాగ్రత్తపడొచ్చని,పంట దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపారు. ఎకరానికి పది వేల రూపాయల పెట్టుబడితో ఖర్చు అవుతాయని,మల్చింగ్ పేపర్ ఉపయోగించి అధిక దిగుబడి రాబట్టుకోవచ్చని కంపెనీ ఎండి శ్రీనివాస్ తెలిపారు.మల్చింగ్ పేపర్ కావలసినవారు 9849378581 సెల్ నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాల్సిందిగా పేర్కొన్నారు.

## ఓట్ల లెక్కింపుపై శిక్షణా కార్యక్రమం

### లెక్కింపులో పొరపాట్లు జరుగకూడదు

### అంకితభావంతో,నిబద్ధతతో పనిచేయాలి

### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, మే 31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఎస్ వెంకన్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు విధులకు కేటాయింపబడిన సిబ్బందికి కంట్రోల్ యూనిట్ లో నమోదు అయిన ఓట్లను లెక్కించు విధానం గురించి, లెక్క చేసిన ఓట్లను వివిధ పత్రాలలో నమోదు చేయు విధానం గురించి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు.సిబ్బందికి ఎన్నికల లెక్కింపు నందు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఒక క్రమ పద్ధతిలో ఓట్ల లెక్కింపు చేయుటకు తగు సూచనలు చేశారు.ప్రతి ఒక్కరు అంకిత భావంతో, నిబద్ధతతో పని చేయాలన్నారు. కౌంటింగ్ హాలులోకి సిబ్బంది సెల్ ఫోన్లు,ఎలాక్ట్రానిక్ వస్తువుల తీసుకు పోవద్దని తెలిపారు.జూన్ 4 నఎనుమాముల మార్కెట్లోజరిగే ఓట్ల కౌంటింగులో 17 టేబుళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులోని 19/ఏ గోదాములో కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సిబ్బందికి ఓట్ల లెక్కింపుకు ఒకరోజు ముందే అనగా జూన్ 3 న కౌంటింగుపై రిహాల్సస్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు స్టేషన్ ఘనపూర్ వెంకటేశ్వర్లు,చిల్పూర్ సరస్వతి,జఫర్గఢ్ ఆంజనేయులు, రఘునాదపల్లి యోగేందర్,లింగాల ఘనపూర్ వినయలత తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సేవలో హనుమాన్ భక్తులు...!

### హనుమాన్ దీక్ష... సకల పుణ్యఫలం

### నియమ నిష్టలతో పూజిస్తే సత్ఫలితం

### నేడు హనుమాన్ జయంతి

చెన్నారావుపేట మే 31 (సూర్య మేజర్ న్యూస్): ఎక్కడ చూసినా గ్రామాలలో హనుమాన్ మాలాధారుల సందడి కనిపిస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే అంజన్న సేవలో మాలాదారులు తరించారు. మండల, అర్ధ మండల దీక్షలను స్వీకరించి స్వామివారిని నియమ నిష్టలతో పూజించారు. అంతేకాక దీక్ష నియమాలను పాటిస్తూ అంజన్న సేవలో నిమగ్నమయ్యారు. దీక్ష ద్వారా భక్తి భావనతో పాటు సేవా తత్వం కూడా అలవడుతుందని హనుమాన్ మాల ధారణ భక్తులు తెలిపారు. మండల అంటే 41 రోజులు, అర్ధ మండలా అంటే 21 రోజుల దీక్షలను హనుమాన్ స్వాములు గత కొద్ది రోజులపాటు చేపట్టారు. నేడు శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధారణ చేపట్టిన భక్తులంతా మాల ధారణను విరమిస్తారు. ఇప్పటికే మాలాధారణ విరమణ చేయటానికి మాలాధారణ చేసిన స్వాములు కొండగట్టు, భద్రాచలం, తిరుపతి, విజయవాడ, గీసుకొండ, తదితర పుణ్యక్షేత్రాలకు తరలిపోయారు. ఆంజనేయ స్వామి మాలను ధరించాలని భావించేవారు ఎక్కువగా పాల్గొన మాసంలో వారం, రోజు, నక్షత్రం, తిథులు చూడాల్సిన అవసరం లేదు. హనుమాన్ జయంతి కి ముందు మండల దీక్షలు ధరించేవారు 41 రోజుల ముందు ఆంజనేయ స్వామి మాలధారణ చేస్తారు. హనుమాన్ జయంతి వరకు 41 రోజులు పూర్తయినట్లుగా ఆంజనేయస్వామి



మాలలను గురుస్వాముల ద్వారా పురోహితుల ద్వారా స్వామివారి ప్రతిమ గల మాలలను మాత్రమే ధరించాలి. దీక్షపూనిన స్వాములు ఆంజనేయ స్వామిని మనస్ఫూర్తిగా ధ్యానిస్తే ఓం శ్రీ రామదూతాయ నమః అనే నామాన్ని జపంతో స్మరిస్తే అతి బలవంతుడు ఆంజనేయుడు రాత్రివేళ పడుకున్న సమయంలో సాక్షాత్తు కనిపిస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఒకవేళ మాల వేసిన స్వామి ఏదైనా పొరపాటు చేస్తే అతి తక్కువ సమయంలోనే శిక్షించబడతాడని భక్తుల విశ్వాసం. ఏదైనా స్వాములు మాలలు ధరించి 41 రోజులు రామనామ స్మరణతో ఆంజనేయ స్వామి దైవచింతనలో నిమగ్నమవుతారో వారు అనుకున్న కోరికలు నెరవేరడంతో పాటు తన ఇంటికి సంవత్సర కాలం పాటు శ్రీరామరక్షగా ఆంజనేయస్వామి ఉంటాడని నమ్ముతారు. ఆంజనేయ స్వామి పూజలు చేసే భక్తులు కలశంపై 13 ముళ్ళతో కూడిన తాడును ఉంచి పూజలు నిర్వహించాలి. శ్రీరామదూతాయ నమః అనే జపాన్ని చేయాలి. తద్వారా సంవత్సర కాలం పాటు ఆంజనేయస్వామి కుటుంబానికి శ్రీరామరక్షగా ఉంటాడని బలమైన నమ్మకం.



#### పూజా విధానం...

ఓం ఓం ఓం ఓంకారం చేయాలి. పిదప మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అని స్మరించాలి. అనంతరం గురుబ్రహ్మ, గురు విష్ణు శ్లోకం, శుక్లాంబరధరం శ్లోకం, హనుమాన్ చాలీసా 11 సార్లు పటనం, ఓం శ్రీ రామ జయ రామ జయ జయ రామ అంటూ 108 సార్లు జపించాలి. ఓం శ్రీ రామదూతాయ నమః దీక్షా మంత్రం 108 సార్లు సర్వ దేవత నామ సంకీర్తన చేయాలి.

#### సేవా దృక్పథం అలవడుతుంది...

బొనగాల శ్రీనివాస్, హనుమాన్ మాల ధారణ భక్తుడు. హనుమాన్ దీక్ష స్వీకరిస్తే సేవా దృక్పథం అలవడుతుంది. ప్రతిరోజు పూజలు, భజనల్లో పాల్గొనడంతో భక్తి భావన పెంపొందుతుంది. మనసు కూడా ప్రశాంతంగా, ఉల్లాసంగా ఉంటుంది. స్వామివారి సేవలో పాల్గొనడం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలి.

#### ఆధ్యాత్మిక చింతన కోసం మాల ధరించా...

పర్శ కిరణ్, హనుమాన్ మాల ధారణ భక్తుడు. ఆధ్యాత్మిక చింతన కోసం మాలను ధరించాను. నిజజీవితంలో కుటుంబంలో ఉండే కష్టనష్టాలు, సంసారం, సౌభాగ్యం ఎల్లవేళలా ఉండేవే. కొంతకాలంగా ఆంజనేయ స్వామి మాల ధరించి ఆధ్యాత్మిక చింతనను అవలంబిస్తున్న. మాల వేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు దరి చేరవు.

#### కోరిన కోర్కెలు తీర్చే స్వామి..

చెవ్వ వెంకటేశ్వర్లు, హనుమాన్ మాల ధారణ భక్తుడు. కోరిన కోర్కెలు తీర్చే స్వామి అంజన్న. మాల వేయడం ద్వారా మనో సంకల్పం, ధ్యానం, ధ్యాస నియమ నిబంధనలతో జపిస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయి. మాల వేయడం ద్వారా మనసు ఉల్లాసంగా, ప్రశాంతంగా ఉంటుంది. హనుమాన్ దీక్ష ఎంతో పవిత్ర పుణ్యకార్యంగా భావించాలి.









## మరియపురం గ్రామాన్ని రోల్ మోడల్‌గా తీసుకోవాలి

### ప్రణాళికలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

### కేంద్ర,రాష్ట్ర నిధులను సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్రీయ్ గ్రామ్ స్వరాజ్ యోజన కన్సల్టెంట్ రుచి యాదవ్

గీసుగొండ మే31మేజర్ న్యూస్ (సూర్య) గ్రామాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొనుటకు ముందస్తుగా (జిపిడిపి) గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ పంచాయతి రాజ్ విభాగంలోని రాష్ట్రీయ్ గ్రామ్ స్వరాజ్ యోజన కన్సల్టెంట్ రుచి యాదవ్ అన్నారు. జాతీయ స్థాయిలో పలు అవార్డులు పొందిన గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి,మరియాపురం గ్రామాలను శుక్రవారం టీం సభ్యులు పరిశీలించారు.ఆయా గ్రామాలు అభివృద్ధి చెందిన తీరు తెన్నుల గురించి స్తానిక ప్రజలను,మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు.గంగదేవిపల్లి గ్రామం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందటానికి 20 సంవత్సరాల గ్రామస్తుల కృషి ఉందని మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి వివరించారు.అనౌతరం మరియాపురం గ్రామములోని నర్సరీ,పల్లెప్రకృతి వనం,బోర్ రీచార్జ్ పిట్,గ్రామ పంచాయితిలోని పలు రికార్డులు పరిశీలించి పంచాయితి కార్యదర్శి స్వప్న ను అభినందించారు. మరియపురా గ్రామం మాదిరి అన్ని గ్రామాలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రొఫైల్ ను రూపొందించుకోవాలని అన్నారు.మరియాపురం గ్రామ ప్రొఫైల్ మోడల్ గా వున్నదని ప్రతి గ్రామ పంచాయితీ ఫెస్ బుక్,వాట్స్ అప్,సామాజిక మాధ్యమాల్లో ఆయా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి షేర్ చేయాలన్నారు. కార్యక్రమములో ఈ టి సి ప్రిన్సిపాల్ విజయ నాయక్,డి ఎల్ పిఓ వేదవతి,ఎంపిడిఓ వెన్న కృష్ణవేణి,తహసీల్దార్ యం డి రియజుద్దీన్, డి టి ఎం కూసం రాజమౌళి, కర్నాకర్, ఎంపీఓ అడేపు



ప్రభాకర్,యన్ ఐ అర్ డి యంగ్ మ్యాన్ శేఖర్,హాసన్పర్తి లోని ఈటీసీ ప్యాకల్టి రవి ప్రకాష్,యాదగిరి,మహేశ్వరి,పంచాయితి కార్యదర్శులు వేణు ప్రసాద్,తపస్విని,స్వప్న,ప్రశాంత్,ఈ పంచాయితి ఆపరేటర్లు వేల్పుల సురేష్, శైలజ,ఆశ,అంగన్వాడీ టీచర్ లు,మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరమ్డ్ ఫోర్సెస్ డిగ్రీకోర్సుల్లో దరఖాస్తుల గడువు పెంపు

### సైనిక ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస స్వామి

### డైరెక్టర్ శ్రీనివాసరావు




ఖానాపూర్ మే 31,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న సైనిక్ స్కూల్ అకాడమి లో 2024-25 సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం లో బిఏ (ఏచ్ఈపి ) బి.ఎస్సి (ఎంపీసీ ) గ్రూప్లలో ప్రతి గ్రూప్లో 40 సీట్ల కోరకు దరఖాస్తులు చేసుకోవాలని అకాడమి ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస స్వామి , డైరక్టర్ కల్నల్ శ్రీ. ఎడ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్స్ శేరి కుమార్ , ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీతో పాటు మొదటి నుండి సిడిఎస్, తో పాటు వివిధ సాయుధ దళాల ఉద్యోగాలకు శిక్షణ ఇస్తార తెల్పారు ఆఫర్ చేస్తున్న కోర్సులు సీట్లు బి.ఏ (ఏచ్ఈపి )-40 బి .ఎస్సి (ఎంపీసీ )-40 అప్లై కు లాస్ట్ డేట్ మే 30 ఉండగా దరఖాస్తు స్వీకరించుటకు జూన్ 15, 2024 పొదగించనైనది. అర్హత ఇంటర్ పాస్, ఎంపిక రాత పరీక్ష , ఫిజికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఫీజు రూ 100 దరఖాస్తు విధానం ఆసక్తి గల అభ్యర్థులు వెబ్సైట్ కి వెళ్లి అప్లికేషన్ ఫారం డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపి సంబంధిత పత్రాలు జతచేసి, ప్రిన్సిపాల్ పెరుమీద ఖ:100/- డిడి తీసి లేదా క్రింది ఏదేని నెంబర్కి యూపిఐ ద్వారా చెల్లించి (స్క్రీన్ షార్ట్ జిరాక్స్, పూర్తి దరఖాస్తు కాపీ క్రింది అడ్రస కీ పంపగలరు ప్రిన్సిపాల్ టీటీడబ్ల్యూఆర్ సైనిక్ స్కూల్ అశోక్ నగర్, మండల్ ఖనాపూర్, జిల్లా వరంగల్ పిన్ 506132 కు పంపగలరు లేదా సంబంధిత జీరాక్స్ పత్రాలు (ఎస్ఎస్సి మెమో ,ఇంటర్ షార్ట్ మెమో , బోమాఫీడ్స్ ,క్యాస్ట్ ,ఇన్కమ్ , రెసిడెన్స్ సర్టిఫికెట్స్ , ఫొటోస్ -5) తీసుకోనినేరుగా కళాశాల కు వచ్చి అప్లై చేసుకోవచ్చు. మా కళాశాల ప్రత్యేకతలు1.సాధారణ డిగ్రీ తో పాటు సిడిఎస్ ఇతర పోటీపరిక్షలకు ప్రత్యేక ఉచ్చిత శిక్షణ ఇవ్వబడును 2.ఎన్సిసిలో అర్హులకు అవకాశం కల్పించబడును3.ఆర్మీ ఇన్స్ట్రక్టర్ ల చేత ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును, పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నంబర్స్ 9963584516, 9398068250 వెబ్సైట్ https://www.tgtwgurukulam .telangana. gov.in/ ఒక ప్రకటన తెలిపారు.

## మానుకోట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



నర్సింహులపేట మే 31 సూర్య మేజర్ న్యూస్. మండల కేంద్రంలోని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీచేశారు.తనిఖీలో భాగంగా లైసెన్సులు, బిల్ బుక్స్, రైతు విక్రయ నమోదు రిజిస్టర్, స్టాకు రిజిస్టర్, స్టాక్ బోర్డు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడంజరిగింది.అనంతరం డీలర్లతో మాట్లాడుతూ 1,ఎమ్మార్పీ రేటుకు మాత్రమే అమ్మాలి.2,బిల్ మీద విత్తనానికి సంబంధించిన పూర్తి డీటెయిల్స్ రాసి ఇవ్వాలి. 3,డిమాండ్ ఉన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది వారు అన్నారు.4. అనుమతి లేని విత్తనాలు మరియు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే లైసెన్సు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది డీలర్లకు సూచించారు.5. గ్రామాల్లో నేరుగా విత్తనాలు విక్రయించడం నిషేధం అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.6. మిర్చి విత్తనాలు అమ్మే డీలర్లు విత్తనానికి సంబంధించిన జీవోటీ సర్టిఫికెట్ కలిగి ఉండవలెనువారు సూచించారు.7. విత్తనాల భౌతిక నిల్వలు బిల్ బుక్స్,స్టాక్ పుస్తకములలో, గల నిల్వలతో సరిపోవలెను. పై విషయాలు అన్నీ డీలర్లు అందరూ కచ్చితంగా పాటించాలని రైతులకు పరిచే విధంగా ఎవరు చూసినాఎంతటి వారి పైన చట్టపైనమైన కఠిన శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎస్ ఐ గండ్రతి సతీష్, ఏ ఈ ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలి జిల్లా యువజన, క్రీడాల శాఖ అధికారి చిర్ర రఘు



భూపాలపల్లి రూరల్ మే 31,మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనీ మొగుళ్లపల్లి మండలం లోని ఇస్సిపేట్ గ్రామం లో నిర్వహిస్తున్న కబడ్డీ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత క్రీడా శిబిరం చివరి రోజు ఉన్నందున శుక్రవారం ఆయన ఇస్సిపేట్ గ్రామంలోని క్రీడ శిబిరాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలో తమ ప్రతిభను చాటి జాతీయ ,అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోచ్ శ్రీ రాజు, ఖేలో ఇండియా కోచ్ చల్ల నివాస్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పొగాకు వాడడం ఆరోగ్యానికి హానికరం

### చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని స్వాతి

గణపురం మే 31 మేజర్ న్యూస్ సూర్య: పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరమని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్వాతి అన్నారు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా, నేను నా జీవితంలో ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను ఎప్పుడూ ఉపయోగించనని లేదా తిననని ప్రతిజ్ఞ చేయించాలి. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులం దరినీ పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకూడదని నేను ప్రేరేపిస్తాను. పొగాకు ఉత్పత్తుల వాడకం నుండి నా పర్యావరణ రక్షణకు కూడా నేను సహకరిస్తాను. అని ప్రతిజ్ఞ చేశారు పొగాకు వాడడం వల్ల జరిగే నష్టాలను వివరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణవేణి విజయలక్ష్మి పరమేశ్వర్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

### భౌతిక శాస్త్రం పట్ల వివక్షతగదు

### ఎఫ్‌పిఎస్‌టి జిల్లా అధ్యక్షుడు బిల్ల రఘునాథ్ రెడ్డి



గణపురం మే 31 మేజర్ న్యూస్ సూర్య: భౌతిక శాస్త్రా ఉపాధ్యాయులను ఆదేశిస్తూ వచ్చిన మెమో సరైంది కాదని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎఫ్ పి ఎస్ టి జిల్లా అధ్యక్షుడు జిల్లా రఘు నాథరెడ్డి మండిపడ్డారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఉన్నత విద్యలో ఎంతో ముఖ్యమైన భౌతిక శాస్త్రాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకొని 50 మార్కులకు కుదించి నాలుగు పీరియడ్లతో సరిపెడుతూ, గణిత శాస్త్రం బోధించాలని ఆదేశించడం సరైంది కాదన్నారు. దీని వల్ల విద్యార్థులకు అరకొరగా భౌతిక శాస్త్రం నేర్పడం అవుతుందని. భౌతిక రసాయన శాస్త్రాలకు వంద మార్కులకు పెంచాలన్నారు బయాలజీ బౌతిక రసాయన శాస్త్రానికి విడివిడిగా పరీక్షలు నిర్వహించాలన్నారు 6 ,7 తరగతిలో భౌతిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బోధించాలన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ గణితం బోధించలేమ న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ విషయమై వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజబాబు ,సైన్స్ ఆఫీసర్ స్వామి , సుబాకర్ , మధు గోన శీను. రవీందర్ ,కవిత ,పద్మజ రాజు నాయక్ మహేందర్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో విశిష్ట సేవలు అందించి పదవి విరమణ పొందినవారికి ఘనంగా సన్మానం

మహబూబాబాద్, టౌన్, మే 31, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ టిఎస్ఆర్టిసి సంస్థలో వివిధ హోదాలలో పని చేసిన సూపర్డెంట్ (టి)డి.వెంకన్న, డిప్యూటీ సూపర్డెంట్ (ఎం) జగన్ మోహన్ ఎ.డి.సి వెంకటేశ్వర్లు, డ్రైవర్ ఎస్ ఎన్ రావు లు శుక్రవారం పదవీ విరమణను మహబూబాబాద్ డిపో లో డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగస్తులు, సెక్యూరిటీ సిబ్బంది మరియు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.





### విత్తనల కొనుగోలు విషయంలో

## రైతులు జాగ్రత్తలు పాటించాలి

### నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

### సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్

తాడ్వాయి మే 31 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కామారం గ్రామపంచాయతీ కార్యాల యంలో విత్తన కొనుగోలులో రైతులు జాగ్ర త్తలు పాటించాలని ఏవో పోరిక జై సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమా వేశానికి ముఖ్యఅతిథిగా ఏటూర్ నాగారం సహాయ వ్యవసాయ సంచా లకులు ఏడిఏ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఎవరైనా విత్తనాలు కొనుగోలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి కొనుగోలు చేయాలని కేవలం వ్యవసాయ శాఖ గుర్తించిన అదికృత డీలర్, గుర్తింపు పొందిన సంస్థల దగ్గర తప్ప మరి,ఏ చోట కొనుగోలు చేసి, మోసపోవద్దని మార్కెట్లో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇలాంటి మోసపూరిత విత్తనాలు,కొనుగోలు చేయకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో, ఏవో జై సింగ్,ఏఈఓ రవికుమార్ , గ్రామా రైతులు పాల్గొన్నారు.

### కాకతీయ కళా తోరణాన్ని

## యధావిధిగా కొనసాగించాలి

భూపాలపల్లి టౌన్ మే 31 మేజర్ న్యూస్ సూర్య: ఓరుగల్లు కాకతీయ కళాతోరణం కాకతీయుల సుపరిపాలనకు ఓరుగల్లుకీర్తి ని చాటే చిహ్నామని అలాంటి ఎంతో చారిత్రక గుర్తింపు ఉన్న ఈ కాకతీయ కళా తోరణాన్ని తెలంగాణ రాష్ట్ర రాజ ముద్ర నుండి తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం మరో మారు పునరా లోచించి కాకతీయ కళా తోరణాన్ని యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. కాకతీయ కళా తోరణాన్ని తొలగించి ఉమ్మడి వరంగల్ ఔన్నత్యం ను కించ పరిచే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అప్పటి ప్రభుత్వం రాజముద్రను రూపొందించి ఆ చిహ్నం లో చార్మినార్ తో పాటు కాకతీయ కళాతోరణాన్ని చేర్చిందని కాకతీయులు పరిపాలించిన కాలంలో నిర్మించిన ఈ కళా తోరణం కాకతీయుల సుపరిపాలన కు గుర్తుగా భావిస్తుంటారని పదేళ్లుగా ఇదే రాష్ట్ర చిహ్నం గా కొనసాగిందని అయితే గత డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం కొన్ని మార్పులు చేర్పులు చేయడం జరిగిందని అందులో భాగంగా ఈ కళా తోరణం తొలగింపు చేస్తామని కథనాలు వస్తున్నాయని ప్రతీ ఓరుగల్లు బిడ్డ వ్యతిరేకించాలని సతీష్ రెడ్డి కోరారు.ఈ మేరకు సి.యం. ఓ కార్యాలయం కి మెయిల్ కూడా పెట్టడం జరిగిందని అన్నారు.

### మీ సేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో వేంకటేశ్వర్లు



స్టేషన్ ఘనపూర్, మే 31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను స్థానిక తహశీల్దార్ వేంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీసేవ కేంద్రా లలో కులం ,ఆదాయం, నివాసం, పుట్టిన తేదీ దృవపత్రం ,మరణ ధ్రువపత్రం ,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇతరత్రా ఆన్లైన్ సేవలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాన్ని పరిశీలించారు. మీ సేవ కేంద్రాల్లో ధృవపత్రాలను దరఖాస్తు చేసినప్పుడు దరఖాస్తుదారుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే తీసుకోవాలని అంతకు మించి ఎక్కువ మొత్తం ఎట్టి పరిస్థితిలో తీసుకోరాదని మీ సేవా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ మొత్తం తీసుకున్నట్లయితే ఆ మీసేవ కేంద్రాలపై తగు చర్యలను తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన కలెక్టర్



### నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలుంటాయి

### ఎమ్మార్పీ ధరను మించి అమ్మకూడదు

### ప్రతి డీలర్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



స్టేషన్ ఘనపూర్, మే 31,మేజర్ న్యూస్(సూర్య): నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హెచ్చరించారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమల ఫెర్టీలేజర్స్ డిపో, అగ్రోస్ రైతు సేవ కేంద్రం విత్తన దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీలర్ వద్ద ఉన్న పత్తి విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. వాటి లాట్ నెంబర్, జీఈఏసీ అప్రూవల్ నెంబర్లు, కంపెనీ వివరాలను పరిశీలించారు. ప్రతి డీలర్ వద్ద విత్తనాలు కొన్న రైతుల వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను చెక్ చేశారు. అందులో భాగంగా ఇద్దరు రైతులతో ఫోన్లో మాట్లాడి వారు కొన్న పాకెట్స్ వివరాలు, కొన్న ధర, బిల్ తీసున్నారా లేదా అని ఆరా తీశారు. రైతులకు అన్ని రకాల పత్తి విత్తనాలలో బీజీ 2 జీన్ ఉంటుందని రైతులకు ఈ విషయం అర్థమయ్యే విధంగా చెప్పాలని డీలర్లకు సూచించారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరకు మించి ఎవరు కూడా విత్తన పాకెట్స్ అమ్మకూడదని ఒకవేళ అమ్మితే తగిన చర్య తీసుకోవడం జరుగుతుందమన్నారు.ఒక వేళ నకిలీ విత్తనాలు అమ్ముతూ పట్టుబడితే ఆ దుకాణం సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వి.వినోద్ కుమార్,మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎస్సై నాగరాజు, ఏఎస్సై రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో ఒకరి మృతి

### నివాళులు అర్పించిన ఏకలవ్య సంఘం భాద్యులు




చెన్నారావుపేట మే 31 (సూర్య మేజర్ న్యూస్): వడ దెబ్బతో ఒకరు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. చెన్నా రావుపేట మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య (70) వడ దెబ్బకు గురై గురువారం రాత్రి మరణించాడు. తన వృత్తిలో భాగంగా మేత కోసం పందులను తీసుకొని పొద్దంతా ఎండలో తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అనంతరం పొద్దంతా ఎండలో ఉండడంతో వడదెబ్బకు గురై వాంతులు, విరేచనాలు చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాద్యులు ఆయన స్వగృహానికి చేరుకొని ఐలయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఐలయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐలయ్య కుటుంబ సభ్యులను పరమార్శించి రూ.3 వేల ఆర్థిక సహాయంను అందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్య, ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీను, పులిశేరు సమ్మయ్య, పులిశేరు రాజేందర్, పులిశేరు వెంకటేష్, కుమారస్వామి, పల్లకొండ సారయ్య, పల్లకొండ మల్లయ్య, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

కాటారం, మే 31, మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాని కలిగిస్తాయని పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఖో ఖో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. నేటితరం పిల్లలు ఎక్కువగా చరవాణిలకు బానిసలుగా మారడం జరిగిందని, క్రీడల యొక్క ఔన్నత్యాన్ని తల్లిదండ్రులు గ్రహించి తమ పిల్లలను క్రీడల వైపు మళ్ళించే ల జాగ్రత్తలు తీసుకుంటే వారి భవిష్యత్తు ఆనందమయం అవుతుందని సూచించారు. క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లయితే విద్య ఉద్యోగ అవకాశాల్లో కూడా రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని క్రీడాకారులకు ఉద్దేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు సందీప్, శ్రీనివాస్, భాస్కర్, ఉపాధ్యాయులు అనిల్ శరత్, మహేష్, నాగరాజు, మోహన్, సీనియర్ ఖో ఖో క్రీడాకారులు మంతెన శ్రీనివాస్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ వన్ అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టిక్కెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలి

### 10 తర్వాత అభ్యర్థులకు నో ఎంట్రీ
### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 31 ,మేజర్ న్యూస్ సూర్య : 9వ తేదీన నిర్వహించనున్న గ్రూప్- 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈరోజు నుండి టిజిపిఎస్సి వెబ్సైట్ నుండి హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. కమిషన్ వెబ్సైట్ https://www .tspsc. gov.inలో హాల్ టికెట్స్ అందుబాటులో ఉంచబడ్డాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఓ.ఎం.ఆర్ మోడ్లో ప్రిలిమినరీ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) జూన్ 9వ తేదీ ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ మూసివేయబడుతుందని అన్నారు. ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్ష కోసం అభ్యర్థులకు ముందుగా ముద్రించిన వివరాలతో కూడిన వ్యక్తిగతీకరించిన ఓ.ఎం.ఆర్ జవాబు పత్రం అభ్యర్థులకు అందించబడుతుందిని తెలిపారు. అందువల్ల అభ్యర్థుల సౌలభ్యం కోసం చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి బబ్లింగ్ మొదలైన వాటి కోసం సూచనలు, విధానాన్ని అర్థం చేసుకోవడానికి నమూనా ఓ.ఎం.ఆర్ షీట్ కమిషన్ వెబ్సైట్ జ్టిఇట//ీఠీఠ్.ట్చఞఛ.జౌఠి.జీులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఉదయం 9.30 గంటలకు పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్స్ అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం ప్రారంభమవుతుందని అన్నారు. ఇన్విజిలేటర్ ద్వారా తన బయోమెట్రిక్ హాజరు తీసుకునే వరకు అభ్యర్థులెవరూ పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎవరైనా అభ్యర్థి తన బయోమెట్రిక్ హాజరు ఇవ్వకపోతే అతని, ఆమె యొక్క ఓ ఎం.ఆర్ జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, ట్యాబులు,



పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్ లు, మేథమేటికల్ టేబుల్లు, లాగ్ బుక్లు, లాగ్ టేబుల్లు, వాలెట్, హ్యాండ్బ్యాగులు, జోలాలు, పౌచ్లు, రైటింగ్ ప్యాడ్లు, నోట్స్, చార్టు, లూజ్ షీట్లు వంటివి అనుమతించరని అన్నారు. ఆభరణాలు, ఇతర గాడ్జెట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు లేదా రికార్డింగ్ సాధనాలు ధరించి రావడం నిషేధమని తెలిపారు. అభ్యర్థులు బూట్లు ధరించకుండా చెప్పులు మాత్రమే ధరించాలని సూచించారు.అభ్యర్థులు తమ వేళ్లపై బయోమెట్రిక్ హాజరు నమోదుకు ఆటంకం కలిగించే మెహెందీ, తాత్కాలిక టాటూలు లేదా ఏదైనా అబ్బ్రక్టివ్ మెటీరియల్ కలిగి ఉండకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్, స్టోరేజీ పాయింట్ సౌకర్యాన్ని కల్పించదని అభ్యర్థులు గమనించాలని ఆయన సూచించారు. అభ్యర్థులు మాల్ ప్రాక్టీసు కు పాల్పడినా వారి పరీక్ష రద్దు చేయబడుతుందిని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.



## ఇరుముడితో బయలుదేరిన హనుమాన్ స్వాములు

చెన్నారావుపేట మే 31 (సూర్య మేజర్ న్యూస్): ఇరుముడితో గ్రామాలలోని హనుమాన్ స్వాములు మాల విరమణ చేయడానికి పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు. మాలధారణ చేసిన హనుమాన్ భక్తులు శుక్రవారం గ్రామాలలోని హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాలలోని పురవీధుల గుండా తిరుగుతూ నగర సంకీర్తన నిర్వహించి భజనలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకొని భద్రాచలం, విజయవాడ, కొండగట్టు, గీసుకొండ, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంకటి చంద్రమౌళి, బొనగాల శ్రీనివాస్, గట్ల రాంబాబు, భూషబోయిన రాజేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, కంకల రాజు, చాపర్తి రాజు, ననుమాస కరుణాకర్, పర్ష కిరణ్, చిరుతం సంపత్, చేరాలు, కుమారస్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర మైతేనే బయటికి వెళ్ళండి

### రానున్న 4 రోజులు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట మే 31 (సూర్య మేజర్ న్యూస్): రానున్న నాలుగు రోజులు అత్యవసరమ యితేనే ప్రజలు బయటికి వెళ్లాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే 4 రోజులు ఉష్ణోగ్రతలు సుమారు 49 నుండి 55 డిగ్రీలకు చేరుకుంటుందని వాతావరణ శాఖ తెలిపిందని కాబట్టి వచ్చే 4 రోజులు వడ దెబ్బకు గురి కాకుండా ఇళ్లలోనే నీడ పట్టున సేద తీరాలని ప్రజలకు సూచించారు. ఉదయం 11 గంటలలోపు పనులు ముగించుకొని ఇళ్ళకి చేరుకోవాలని సాయంత్రం 5గంటల తరువాతనే బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరు కూడా ఎండలో బయట తిరిగి వడదెబ్బకు గురై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఆయన కోరారు.




## సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

చెన్నారావుపేట మే 31 (సూర్య మేజర్ న్యూస్): సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలను అతని వీరాభిమాని చెన్నారావుపేట గ్రామానికి చెందిన గొడిశాల స్వామి ఘనంగా నిర్వహించాడు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో పోలెపల్లి బిక్షపతి, ఇల్ల సూరయ్య, కందుల స్వామి, వనపర్తి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకుసకాలంలోనాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలి

### అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్
### రాష్ట్ర నాయకులు, బుర్కా వెంకటయ్య



కొత్త గూడ, మే,31,(మేజర్ న్యూస్ (సూర్య): రైతాంగానికి అవసరమైన అన్నిరకాల విత్తనాలు ఎరువులు సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలని కోరుతూ శుక్ర వారం రోజున అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కొత్తగూడ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ,ఈ సారి వ్యవసాయ సీజన్ ముందస్తుగానే ప్రారంభమైంది. ప్రభుత్వం నుండి రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను ఎరువులను సబ్సిడీపై అందించటంలో ప్రభుత్వం విఫలమవుతున్నందున ప్రయివేటు కంపినీలు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నాయి. ఫలితంగా చీడపీడలు పడి రైతులు ఆశించిన దిగుబడి రాక రైతులు అప్పుల ఊబిలో కురుకు పోతున్నారు. కావున వరితోపాటు పత్తి, మిర్చి తది తర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ఎరువులను ప్రభుత్వమే 75% సబ్సిడీ పై రైతులకు అందించాలని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారుల దోపిడీలను అరికట్టాలని జూన్ నెలలోపే రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని దొడ్డు ధాన్యానికి 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సమగ్ర పంటల భీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలని పంటల ప్రణాళికను తయారుచేసి అన్ని రకాల పంటలకుముందస్తుగానే మద్దతు ధరను ప్రకటించాలి, కనీస మద్దతు ధర రైతు రుణ విముక్తి చట్టాలను పార్లమెంట్లో ఆమోదించాలి క్రిమిసంహారక మందుల్లో కల్తిని అరికట్టి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు బూర్కా బుచ్చి రాములు, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, మండల ఉపాధ్యక్షులు గజ్జి సోమన్న, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ, రాష్ట్రనాయకురా లు ఆగబోయిన నర్సక్క ,ఇ. శ్రీశైలం, పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జాష్ణు, మంగన్న, పూర్ణ చందర్, తోలెం నిర్మల, ఈర్య, రామ్ ధన్, బంగారు లక్ష్మయ్య,నరసింహ ,రాజేందర్, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదు : కలెక్టర్ ప్రావీణ్య

**ఎవరైనా కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టిస్తే**

**కఠిన చర్యలు తీసుకుంటాం**

**నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలపై**

**రైతులకు అవగాహన కల్పిస్తాం**

**జిల్లా వ్యవసాయ కార్యాలయంలో**

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 7288894714 ఏర్పాటు**



వరంగల్ టౌన్, మే 31, మేజర్ న్యూస్: జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో విత్తనాల లభ్యత, వానాకాలం సాగుపై పాత్రికేయల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈసారి గత సంవత్సరం కంటే ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని చెప్పారు. ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉనందున రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. జిల్లాలో వచ్చే వానాకాలం ఈ సంవత్సరం లక్ష 5 వేల ఎకరాలలో వరి, 1 లక్ష 28 వేల ఎకరాలలో పత్తి , 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాలలో మిరప పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదని ఎవరైనా కావాలని కృత్రిమ విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 7288894714 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన పత్తి విత్తనాలు, ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ అమ్మితే నేరుగా కంట్రోల్ రూమ్ కు సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఫర్టిలైజర్ డీలర్ షాప్ వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ ప్రదర్శించాలని ఆదేశించామన్నారు. లైసెనస్డ్ డీలర్ల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు ఎక్స్పైర్ డేట్, పాకెట్ సీల్ మొదలగు పరిశీలించుకోవాలన్నారు. జిల్లాలో వరి, పత్తి జిలుగు విత్తనాల కు ఎలాంటి కొరత లేదని అన్నారు. జిల్లాకు 3 లక్షల 50 వేల పత్తి విత్తనాలు అవసరం ఉండగా 5 లక్షల 25వేల విత్తన ప్యాకెట్లను వివిధ విత్తన దుకాణాల డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని, ఇప్పటి వరకు లక్ష 50 వేల విత్తనాలు విక్రయించబడ్డాయన్నారు. విత్తనాలు కొరత ఉన్నట్లు రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని, అపోహలు సృష్టిస్తున్నారని అలాంటి తప్పుడు సమాచారాన్ని రైతులు నమ్మొద్దని అన్నారు. విత్తనాలు కొనుగోలులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలపై అవగాహన పెంపొందించుకోవాలని దళారులను నమ్మి తక్కువ ధరకు వస్తుందని ఎటువంటి రసీదు బిల్లు లేని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకై ప్రభుత్వం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఉద్యాన శాఖలతో టాస్క్ ఫోర్స్ కమిటీ వేసిందని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలపై పటిష్టమైన నిఘా పెట్టామని అన్నారు. ఇప్పటికే 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కొనుగోలులో రైతులకు రశీదు ఇవ్వాలని రశీదు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు బిల్లు ఇవ్వక పోతే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై పీ.డి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ లో యజమానులకు డీలర్లకు నకిలీ విత్తనాలు అమ్మకూడదని నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని సమావేశం ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా జిల్లాలోని క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొనుగోళ్ల, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతు వేదికలలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన, నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే కలిగి నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మేలైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడి సాధించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ అధికారులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# తుగ్లక్ పాలనను ప్రజలు తిప్పి కొట్టాలి

**చరిత్ర గుర్తులను తొలగిస్తుంటే జిల్లా మంత్రులు**

**వ్యతిరేకించకపోవడం సిగ్గు చేటు**

**కాకతీయ కళా తోరణాన్ని తీసేస్తే**

**ద్రోహులుగా మిగిలి పోతారు**

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కాళోజీ ధిక్కార స్వరాన్ని చూపిస్తాం**

**ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య**

హనుమకొండ , మే 31, మేజర్ న్యూస్ : తుగ్లక్ పాలన ను ప్రజలు తిప్పి కొట్టాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. కాకతీయ కళాతోరణాన్ని తొలగించాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజి సర్కిల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాం తియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాకతీయ చరిత్రను తీసివేస్తే సహించబోమని హెచ్చరించారు. కాకతీయ కళాతోరణం రాచరికానికి గుర్తు అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞానానికి చింతిస్తున్నామని పేర్కొన్నారు. కాకతీయ కళాతోర్ణం రాచరికానికి కాదని రాజసానికి, సుపరి పాలన కు గుర్తు అని అన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై పోరాడుతుంటే కేసులు పెడుతన్నారని చెప్పారు. కేసులకు ఆదరం, అరెస్టులకు బెదరమని పోరాట మార్గం విడువమని స్పష్టం చేశారు. చరిత్ర గుర్తు లను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించకపోవడం సిగ్గు చేటు అన్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్పందించాలని కోరారు. లోగో ఉంటే కేసీఆర్ ప్రజల మదిలో ఉంటారని పిచ్చి ఆలోచనతోలోగో తీసేస్తే కేసీఆర్ దూరం చేయొచ్చనే





ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. కాకతీయ కళా తోరణాన్ని తీసేస్తే 800 ఏండ్ల గొప్ప కాకతీయ రాజుల చరిత్రను తీసేసిన ద్రోహులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీ య కళా తోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తే మరోసారి దశల వారీగా ఉద్యమిస్తామన్నారు. జిల్లా మంత్రులకు అడుగడుగునా నిరసన తెలియ చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ గొప్ప చరిత్ర ఓరుగల్లు కాకతీయ రాజు లకు ఉందన్నారు. కాకతీయుల చరిత్రను చెరిపిస్తే చెరిగి పోదని, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయం పై పునరాలోచించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్ రంజిత్ రావు, సంకు నర్సింగ్, ఇమ్మడి రాజు లోహిత, రాజు నాయక్ , పులి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.